రాగం : మిశ్ర నటభైరవి (క)
అసావేరి థాట్ (హిం)
తాళం : త్రిస్రగతి (క), దాద్రా (హిం)

రచన : కీ॥శే॥ శశాంక
సంగీతం : పాలగుమ్మి విశ్వనాథం
గానం : కె.బి.కె. మోహన్‌రాజు

# 24. నేల నవ్వుతోందా

ప॥ నేల నవ్వుతోందా రాగాలు రువ్వుతోందా

పూలకారు పుడమిపైన యాత్ర సాగుతోందా ॥నేల॥

చ॥1 గున్నమావి కొమ్మలపై సన్నాయిలు మ్రోగు

చిగురాకుల పల్లకిపై చిలుక కలికి సాగు ॥నేల॥

చ॥2 గుండెలోని పన్నీటిని గోరువంక చిమ్మ

ఒడలంతా పులకింతై ఒదుగును చిలకమ్మ ॥నేల॥

చ॥3 ఎలమావుల పువు గుత్తులు తలంబ్రాలై కురియ

జగమంతా వసంతమై సంతోషం విరియ ॥నేల॥